# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం । 25 । జూన్ । 2023 । పేజీలు : 5


## 26 నుండి రైతుబంధు



**సూర్యాపేట జూన్ 24**
**మనం ప్రతినిధిః**

ఈ నెల 18 వరకు జిల్లా వ్యాప్తంగా కొత్త పాస్ పుస్తకాలను పొందిన, ఆన్‌లైన్ ధరణిలో డిఎస్అయిన రైతులు, ఒక్కసారికూడా రైతుబంధులకు ధరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వానకాలం రైతుబంధు పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 26 నుండి రైతుబంధు ఇవ్వనున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుబంధుకు భూమి పాస్ పుస్తకం, బ్యాంక్ సేవింగ్ ఖాతా, ఆధార్ కార్డుల జిరాక్స్ లతో ధరఖాస్తు చేసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**సూర్యాపేట టౌన్ జూన్ 26 మనం న్యూస్:** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కోరారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలుకావోస్తున్న ఇప్పటికి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, నియోజకవర్గానికి ఒక ప్రెస్ క్లబ్, పోలీస్ భరోసా కార్డులు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రెస్ క్లబ్ లేక చెట్లకింద, హోటళ్లలో కూర్చోవాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఏర్పడిందని తెలిపారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## నూతన సమీకృత కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి



**సూర్యాపేట జూన్ 24 మనం ప్రతినిధిః** నూతన సమీకృత కలెక్టరేట్ పనులను ఇంకో పదిరోజులలో పూర్తి చేయాలని ఆర్అండ్‌బి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, సంబంధిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎక్కువ సంఖ్యలో పనిచేసే వారిని పెంచాలని, మిగిలిన అన్ని పనులను పది రోజుల్లో పూర్తిచేయాలని, పనులలో జాప్యం రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాంపౌండ్‌వాల్, రోడ్లపనులను తర్వగా పూర్తిచేయాలని గుత్తేదారుడికి తెలిపారు. అదేవిధంగా కలెక్టరేట్ భవనం అంతా తిరిగి పనుల నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ నర్సింహనాయక్, ఈఈ యాకూబ్, సిబ్బంది, గుత్తేదారుడు తదితరులు ఉన్నారు.

## విద్య వైద్యతోపాటు ప్రజల అభివృద్ధికి కృషి

### ..ఐఎంఏ నీలగిరి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత



**నల్లగొండ, జూన్ 24 ( మనం న్యూస్ ) :** గ్రామాలలో విద్య, వైద్య తోపాటు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని ఐఎంఏ నీలగిరి జిల్లా అధ్యక్షురాలు సుచరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఐఎంఏ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాటా ్లడారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఆవో గమో చలావో పేరుతో ఐఎంఏ జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లెకు వెళ్లే విధంగా కార్యక్రమం రూపొ ందించిం దన్నారు. 2004లోనే జాతీయస్థాయి లో గుజరా త్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం కొన్ని అవంతరాల వల్ల ఆగిపోయిందని, నేటి నుండి తిరిగి పునః ప్రారంభం కానుందన్నారు. అందులో భాగంగా నల్లగొండ జిల్లాలో జిల్లా కేంద్రానికి చెందిన 17 మంది డాక్టర్లు 19 గ్రామాలను అడాప్ట్ చేసుకొని అభివృద్ధి చేయనున్నారు. వైద్యం అందించడంతోపాటు ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణయే కాకుండా జన జీవనంలో మార్పు తెచ్చేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాల్లో యువతను వలంటీర్లుగా రిక్రూట్ చేసుకుని ముందుకు సాగుతామన్నారు.గర్భిణీలు, రక్తహీనత కల వారికి కూడా తమవంతుగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈసమావేశంలో నీలగిరి జోన్ 3 వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏసిహెచ్. పుల్లారావు, ఐఎంఏ జిల్లా సెక్రెటరీ గౌరీ శ్రీ, డాక్టర్లు రాజేశ్వరి, శోభారాణి తదితరులు ఉన్నారు. డా. సుచరిత చల్లగౌరారం,డా. గౌరీ శ్రీ చెట్ల చెన్నారం,డా. రాజేశ్వరి పెద్ద సూరారం,డా. లీలావతి తీలకుంట గూడెం,డా. పుల్లారావు ఇరుగంటి గూడెం, డా.విఠల్ ఉకండి,డా. శ్రీకాంత్ వర్మ రామలింగాలగూడెం,డా. వసంత పానగల్, డా.రామ్ మోహన్ సురపల్లి, ముసంపల్లి, డా. హరికృష్ణ కాజీరామారం, డా. శశి పాల్ రెడ్డి కనగల్, డా. సంతోష్ రెడ్డి పులిమామిడి, మారెపల్లి, డా.కృష్ణ చైతన్య అనపర్తి, డా. శశాంక్ యడవల్లి, డా. వెంకటరెడ్డి దుప్పలపల్లి, డాక్టర్ ప్రవీణ్ చర్లపల్లి గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగింది.

## నంది అవార్డు గ్రహీత చంద్రశేఖర శాస్త్రికి ఘన సన్మానం



**ఆత్మకూరు(ఎం), జూన్ 24 (మనం న్యూస్):** హైదరాబాద్లో ఇటీవల శ్రీ త్రినయన కళా సాంస్కృతిక కళా నిలయం వారిచే నంది పురస్కారం అందుకున్న మండల కేంద్రంలోని శ్రీ సాయి బాబా దేవాలయం అర్చకులు చంద్రశేఖర శాస్త్రిని స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శ్రీ త్రినయన సాంస్కృతిక కళా నిలయం హైదరాబాద్ వారు తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా విశేష సేవలు అందించిన వేద పండితులకు, జ్యోతిష్య పండితులకు వాస్తు పండితులకు, సంగీత కళాకారులకు నంది పురస్కారం విశేష సన్మానం మంగళ వారం నాడు నిర్వహించగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం ఆత్మకూరు గ్రామ సాయి బాబా అర్చకులు చంద్రశేఖర శాస్త్రికి మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి మరియు సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది పురస్కారం, విశేష సన్మానం దక్కడం రాజధాని హైదరాబాద్ నగరంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పేరు ఉచ్చరించబడడం చాలా సంతోషంగా ఉందని, వారు గత కొన్ని సంవత్సరాలుగా సాయి బాబా దేవాలయం లోని సాయిబాబా కు మరియు భక్తులకు చేసిన పూజా సేవలకు ఫలితమే ఈ గొప్ప పురస్కారం దక్కింది అని, వారికి ఇలాంటి మరెన్నో పురస్కార సన్మానాలు జరగాలని, వారికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డు సభ్యులు బొబ్బల అంజి రెడ్డి, ఎలిమినేటి మురళి, నాయకులు పంజాల నర్సయ్యా, గుండేగాని ఐలయ్యా, మురారిశెట్టి మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, పోతగాని మల్లేశం, పాశం అనంత రెడ్డి,రంగ శ్రీను, ఎలగందుల శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, తొండల అనిల్, గుండేగాని కిరణ్, లోడి మహేష్, పైళ్ళ మహేష్, చేపురీ సాయి సోమేశ్వర్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవి శంకర్ గురూజీని కలిసిన పల్లపు బుద్ధుడు



**చిట్యాల , జూన్ 24(మనం న్యూస్):** ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ ధ్యాన్ మిషన్ ద్వారా విశ్వశాంతి చేకూరుతుంది-ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ బెంగళూరు ఆశ్రమంలో తెలంగాణ ప్రాంతం సీనియర్ టీచర్ శ్రీనివాసరావును మరియు నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ను బెంగళూరు ఆశ్రమంలో సమావేశపరిచి తెలంగాణ లోని ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాల్లో ప్రతి పల్లెలో ముఖ్యంగా రూరల్ ఏరియాలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ద్వారా ప్రతి ఇంట్లో సుదర్శన క్రియ, యోగ, మెడిటేషన్, ప్రాణాయామం, బసిరికా, బ్రీతింగ్ టెక్నిక్స్ ప్రతి ఒక్కరికి అందే విధంగా ఈ యొక్క హర్ ఘర్ ధ్యాన్ మిషన్ ద్వారా విశ్వశాంతి చేకూరే విధంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ సభ్యులు వాలంటరీలు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని తెలియజేశారు. తెలంగాణ ప్రాంతంలోని నల్లగొండ జిల్లాలో ప్రతినిత్యం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ద్వారా హ్యాపీనెస్ కోర్స్ నిర్వహిస్తూ అందుబాటులో ఉంటున్న నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ను రవిశంకర్ గురూజీ పూలమాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ యొక్క హర్ ఘర్ ధ్యాన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి పల్లెకు చేరే విధంగా ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని ఆయా గ్రామాల్లో రైతులు, మహిళలను, పెద్దలను, విద్యార్థులను, అనారోగ్యంగా ఉన్న వారిని మమేకం చేస్తూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ద్వారా అందరికీ ఆరోగ్యం ఆనందం కలిగే విధంగా ధ్యానం అందించాలని రవి శంకర్ గురూజీ తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు అతి త్వరలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ వస్తానని అక్కడ పెద్ద ఎత్తున ప్రోగ్రాం చేద్దామని తెలియపరిచారు. ఈ సమావేశంలో ఇంత గొప్ప అవకాశం కల్పించిన తెలంగాణ ప్రాంత సీనియర్ టీచర్ శ్రీనివాస్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు పల్లపు బుద్ధుడు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, గంజి గోవర్ధన్, మాస శ్రీనివాస్, రావుల వెంకన్న, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటరీస్ పాకాల దినేష్, పాకాల సత్యనారాయణ, మర్రి హరీష్ రెడ్డి, సిద్ధ గాని అశోక్ గౌడ్, బొలుగూరి సైదులు, పల్లపు రాకేష్ పల్లపు సాయి, సారంగపాణి, అమ రోజు సందీప్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శేపూరి రవీందర్ నియామకం



**చిట్యాల, జూన్ 24 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన నకిరేకల్ నియోజకవర్గ నాయకుడు చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ చిట్యాల మండల మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ నియామకం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు హర్షం వ్యక్తం చేశారు. శేపూరి రవీందర్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు ఇచ్చిన బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి కి మరియు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేసే విధంగా రవీందర్ కు ఈ బాధ్యతలు ఇవ్వడం చాలా సంతోషకరం అని పల్లపు బుద్ధుడు అన్నారు.

# అభివృద్ధి పదంలో 9 ఏండ్ల మోడీ పాలన...



**నాగార్జునసాగర్, జూన్ 24 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ నాగార్జున సాగర్ నియోజకవర్గ సమావేశం స్థానిక విజయవిహార్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రధాని గా నరేంద్రమోదీ 9 సంవత్సరాలు పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్, అభియాన్ లో భాగంగా నాగార్జున సాగర్ నియోజకవర్గ సీనియర్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచారని తెలిపారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బిజెపి ఎమ్మెల్యే ప్రబారి శ్రీ ధర్మారావు సాగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు....

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ నాగార్జున సాగర్ నియోజకవర్గ సమావేశం స్థానిక విజయవిహార్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రధాని గా నరేంద్రమోదీ 9 సంవత్సరాలు పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్, అభియాన్ లో భాగంగా నాగార్జున సాగర్ నియోజకవర్గ సీనియర్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచారని తెలిపారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బిజెపి ఎమ్మెల్యే ప్రబారి శ్రీ ధర్మారావు సాగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిక



**గుండాల,** బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి షర్ఫుద్దీన్ శనివారం రోజున ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి టి పి సి సి ప్రధాన కార్యదర్శి బిర్లా ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరినారు ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ అండం సంజీవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం నాయకులు ఈరసరపు యాదగిరి ఎంపీటీసీ కొరనే నరేష్ ఏలూరు రామ్ రెడ్డి డెన్నిస్ రెడ్డి రాజరత్నం మాజీ జెడ్పిటిసి గోల్కొండ యాదగిరి పొన్నగాని నారాయణ అన్నపర్తి యాదగిరి పొడిచేటి వెంకన్న సూదగాని రామచంద్రు భాస్కర్ ఎండి సిరాజ్ ఎస్కే ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**భూదాన్ పోచంపల్లి,జూన్24(మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ సంఘం తరపున దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ పై ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, అంతేకాకుండా ముదిరాజులపై ఎవరైనా తప్పుగా మాట్లాడిన వారికి ముదిరాజ్ సమాజం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ మండల అధ్యక్షులు గుండ్ల భాస్కర్, మండల యువజన అధ్యక్షుడు సోప్పరి పాండు ముదిరాజ్, చెక్కబస్వయ,బాలరాజు, పొనమోని బస్వరాజు,జినుకాల కుమార్,వనం వెంకటయ్య,పొనమోని యాదయ్య, చింతల రామచంద్రం,పోనముని దర్శన్, జీనుకల శ్రీశైలం,జీనుకాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల:** మండలంలోని మాసాన్ పెల్లి గ్రామానికి చెందిన పాలడుగు ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో శనివారం రోజున మృతుని కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఎలిపెద్ది వెంకటరెడ్డి మద్దుల బాల్ రెడ్డి సురేందర్ రెడ్డి చిన్న యాదగిరి రంజిత్ రెడ్డి గోపాల్ దాస్ స్వామి నరేష్ దేవరాజు వెంకన్న ఎల్లయ్య విష్ణు యాదగిరి నర్సయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఫ్రేషర్స్ డే వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,జూన్24(మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశించిన విద్యార్థి విద్యార్థులకు ఫ్రేషర్స్ డే స్వాగత కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వంగూరి పాండు, విశ్వనాథం, స్వాతి, పాషా, దయాకర్,భాను, సంధ్యారాణి, లావణ్య, ప్రియాంక, సరిత, లలిత, నాగమణి, స్వాతి, రజిత, రాజమణి, లత తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ పరిరక్షణకు సమరశీల పోరాటాలు

## తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి

**నల్గొండ, జూన్ 24(మనం న్యూస్ ) :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 16 నుంచి జీపు జాత అదిలాబాదులో ప్రారంభమై శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకోవడం జరిగింది ఈ సందర్భంగా యూటీఫ్ ఆఫీస్ లో సభ జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తొమ్మిది సంవత్సరాలు అవుతుందని ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదని 2018లో టీచర్లకు 1500 హెల్పర్లకు 750 మినీ వర్కర్లకు 1250 పెంచింది కానీ బడ్జెట్ నుండి ఐసిడిఎస్ కు 40 శాతం నిధులు తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయి .బడ్జెట్ తగ్గించడం వల్ల ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుంది పక్క భవనాలు పోషకాహారం సెంటర్ హద్దెలు మిస్ చార్జీలు ఖాళీ పోస్టులు తదితరు అన్ని సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉంటున్నాయి అలాగే 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కులను కార్మికులుగా గుర్తించాలని ,కనీస వేతనం, ఈఎస్ఐ ,పెన్షన్ ,ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసింది కానీ ఇప్పటికి ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగనవాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాడ్యుటీకి అర్హులని తెలియజేసింది కానీ ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపై స్పందన లేదు నూతన విద్యా విధానం పాలసీ ద్వారా ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది టి ఏ, డి ఏ ,లు తోపాటు సకాలంలో వేతనాలు, బిల్లులు మెస్ చార్జీలు చెల్లించడం ఆన్లైన్లో అనేక యాపులు పెట్టి పని భారాన్ని పెంచుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయకుండా పని భారం పెంచుతున్నాయని ఆరోపించారు. వీటి పరిష్కారం కొరకు రాబోయే భవిష్యత్తులో ఉద్యమ పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకుందాం చట్టాలను నాలుగు కోడ్ లుగా తీసుకొచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జీపు జాతాల సందర్భంగా వచ్చిన సమస్యలపై సెక్టారు ప్రాజెక్టుల వారీగా సమావేశాలు జరుపుకొని సిడిపిఓ లకు ,టీ డబ్ల్యూ ఓ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. జూలై 10 కోరికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడీ ఉద్యోగులందరూ నల్ల చీరలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ముట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కే విజయలక్ష్మి బి పార్వతి నాగమణి ప్రమీల రత్న కుమారి, ప్రకృతాంబ మని రూప ప్రమీల వాణి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షులు నాగమణి నకిరేకల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి నల్లగొండ, ప్రధాన కార్యదర్శి బి పార్వతి మిర్యాలగూడ, కోశాధికారి బీ రత్నకుమారి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రమీల, ఉపాధ్యక్షులు ప్రమీల మిర్యాలగూడ, ఉపాధ్యక్షులు ప్రకృతాంబ నల్లగొండ, సహాయ కార్యదర్శి అంబటి మణెమ్మ హాలియా, సహాయ కార్యదర్శి జాకటిజానమ్మ తిప్పర్తి, కమిటీ సభ్యులుగా స్వరాజ్యం, నాగమణి ,సైదాబీ ,రాధాబాయి మణి రూప ,వాణి మంతి, సుభాషిని, గౌరీ, చంద్రమ్మ ,లక్ష్మి లుర్దుమేరీ, రషీదా బేగం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# పద్మశాలిలు సంఘటితంగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

## – జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ



**భువనగిరి, జూన్ 24 (మనం న్యూస్):** ప్రభుత్వం చేనేతలను చిన్నచూపు చూస్తున్నదని, వృత్తిపని కలిగి ఉన్న ఎలాంటి సంక్షేమ పథకాలకు పద్మశాలీలను అర్హులుగా ప్రకటించడం లేదని, విద్యా ఉద్యోగ రాజకీయాల్లో అత్యంత వెనుకబడ్డ పద్మశాలిల హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరందాస్ ధనుంజయ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా చిరందాస్ ధనంజయ్య సమక్షమంలో పూర్తిస్థాయి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా తడుక రమేష్ , ఉపాధ్యక్షులుగా అల్లే బాల్ లింగం, అంకం మురళి, వల్లందాస్ ఆదినారాయణ, కైరం కొండ సుదీర్, కట్కం వెంకటేష్, బేతి రాములు, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వీర మోహన్, కార్యదర్శులుగా కాటబత్తుల గంగేశ్వర్, గజం సత్యనారాయణ, ఐటి పాముల రవీందర్, చిందం ప్రకాష్, కైరం కొండ నాగభూషణం , అంకం పాండు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా చిట్టిపోల్ శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా గుజ్జ అశోక్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనంజయ్య నూతన కార్యవర్గాన్ని పూలవమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి హక్కుల సాధనకు పద్మశాలి సంఘీటితంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈనెల 28న జిల్లా కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం కార్యాలయ ప్రారంభోత్సవం, నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి, మాజీ అధ్యక్షులు చుంచు నాగభూషణం, మాజీ జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం, పెంట బాలరాజ్, గుర్రం శ్రీనివాస్, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో అన్ని హంగులతో ఇండోర్ స్టేడియం



**భువనగిరి, జూన్ 24 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో అన్ని హంగులతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని త్వరలో ప్రారంభించుకుంటున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ తెలిపారు.ఇండోర్ స్టేడియంలో పట్టణ ప్రగతి నిధులు 13 లక్షలతో సింథటిక్ కోర్టు, 2 టేబుల్ టెన్నెస్ కోర్టులు, 2 క్యారమ్ బోర్డులు, లైటింగ్ పనులు ఏర్పాటు చేయడం జరిగిందని, 2 లక్షల 30 వేల జనరల్ ఫండ్ నిధులతో పెయింటింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే పబ్లిక్ టాయ్ లెట్స్ పనులు చేపడతామని తెలిపారు. అన్ని హంగులతో, వసతులతో సర్వాంగసుందరంగా తయారైన ఇండోర్ స్టేడియాన్ని త్వరలోనే ప్రారంభించుకోవడం జరుగుతుందని, క్రీడాకారులకు, పట్టణవాసులకు ఇండోర్ స్టేడియం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# 9వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, జూన్ 24 (మనం న్యూస్):** స్థానిక భువనగిరి పట్టణంలో 9వ వార్డు ఎల్బీనగర్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆకస్మికంగా వార్డులో పర్యటించి పలు సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ నలమాస వెంకటేష్, కొలుపుల నాగరాజ్, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన గోపాల్, జిట్ట వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల పాండు, నాగారం సూరజ్, నాకోటి నాగు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగు సన్నీధిలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులు



**చింతపల్లి జూన్ 24(మనం న్యూస్):**నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మద్దిమడుగు గ్రామంలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ వారి ధర్మపత్నీశ్యామల కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...........దేవరకొండ నియోజకర్గంలోని ప్రజలు స్వామి వారి అనుగ్రహం పొంది సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి వేడుకోవడం జరిగిందని విలేకర్లతో వెల్లడించారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులు నిబంధనలు పాటించాలి:

## 7వ వార్డు సభ్యులు తమ్మడగోని శంకర్

### ..వెంకటేశ్వరనగర్(మాల్)లో డ్రైనేజీ నిర్మాణలో వెడల్పు పెంచాలి



**చింతపల్లి జూన్ 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లోని సాగర్-హైదరాబాద్ రహదారికీ ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులు నిబంధనలు పాటించిసీసీ రహదారికీ 10 పీట్ల వరకు వెడల్పు పెంచి నిర్మించాలని 7వ వార్డు సభ్యులు తమ్మడ గోని శంకర్ అన్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ నిండిపోయి దుకాణాల్లోకి ప్రవేశించడం ద్వారా వ్యాపారస్థులకు తిప్పలుతప్పడం లేదని ఆయన వేదన వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు వేస్తున్న క్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతోకుమ్మకై ఇష్టారాజ్యంగా రోడ్డు వేసి చేతులు దుల్పుకున్నారని ఎద్దేవా చేశారు. రహదారి మధ్యలో నుంచి 90 నుంచి100 పీట్ల వరకు రోడ్డు వెడల్పు నిర్మాణం పెంచి చేపట్టాల్సిన అధికారులు కేవలం తక్కువ పీట్ల వరకు కుదించి డ్రైనేజీ పనులు చేపట్టం భవిష్యత్తులో వ్యాపారస్థులకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హయంలోనే పలు ప్రాజెక్టులను నిర్మించాం

**సూర్యాపేట టౌన్ జూన్ 24 మనం న్యూస్:** సూర్యాపేట ప్రాంతంలో జలహారతులు పడుతూ, సాగునీరు తామే తెచ్చామని మంత్రి జగదీష్‌రెడ్డి చెబుతున్నారని, నాగార్జున సాగర్, మూసి ప్రాజెక్ట్‌లను నిర్మించింది కాంగ్రెస్‌పార్టీనేనని, మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిహయంలోనే జలయజ్ఞం కార్యక్రమంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఇక్కడి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నిజమైన ఉద్యమ కారులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఉద్యమ ద్రోహులకు పదవులు మంత్రి జగదీష్‌రెడ్డి ఇచ్చారని, తెలంగాణ సెంటిమెంట్‌తో రెండు సార్లు నియోజకవర్గంలో గెలిచి ఆస్తులు కూడబెట్టుకున్నారని, ఎంతో విద్యార్థుల బలిదానాలకు



చెలించిన సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు. పార్టీ నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని హైదారాబాద్ నిర్వహించిన యూత్ డిక్లరేషన్‌లో స్పష్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో శనగాని రాంబాబు, నేరేళ్ల మధు, నాగిరెడ్డి, భాస్కర్, గిరి తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాగారం, జూన్24(మనం న్యూస్):** మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో శనివారం రూ. 4కోట్ల వ్యయంతో ఈటూర్ నుండి ఫణిగిరి క్రాస్ రోడ్డు వరకు నూతన రోడ్డు విస్తరణ నిర్మాణం పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో రోడ్డు రావాణా శాఖ మంత్రి పర్సనల్ సెక్రటరీ గడ్డం ముకుందారెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యానాల రాంరెడ్డి, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుండగాని అంబయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, సర్పంచ్ పేరాల సరితయాదగిరి, పొదిల రమేష్, చిల్లర చంద్రమౌళి, ఈరేటి అంజి, గంట నర్సింహారెడ్డి, లాజర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలను పరిశీలించిన కాంగ్రెస్ బృంధం

**తిరుమగిరి జూన్ 24 మనం న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో సువర్ణ నివాసానికి అడ్డంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను చేపట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బాధితురాలు సువర్ణ తన ఇంటికి అడ్డంగా కొందరు ఇండ్ల నిర్మాణాలను అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, సంబంధిత అధికారులకు పిర్యాధు చేసినప్పటికి ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, అమరేందర్‌రెడ్డి, కందుకురి అంబేద్కర్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, చింతకాయల సుధాకర్, మదు, రాజేష్, మహేష్, యశ్వంత్ తదితరులు పాల్గోన్నారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాన్ని కూల్చివేయాలంటు వేడుకోలు మున్సిపాలిటీలోని 5వ వార్డులో తన ఇంటికి ఎదురుగా చీకటి ఎల్లయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా నిర్మిస్తున్న





అక్రమ కట్టడాన్ని అధికారులు వెంటనే తొలగించాలని బాధితురాలు కామిండ్ల సువర్ణ స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్‌కు లిఖిత పూర్వకంగా పిర్యాధు చేసిన పట్టించుకోవడంలేదని జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగించాలని కోరారు.

# బుచ్చయ్య మృతి తీరని లోటు: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్

## ....కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం

**చింతపల్లి జూన్ 24(మనం న్యూస్):**

చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)కు చెందిన అంగిరేకుల బుచ్చయ్య మృతి తీరని లోటని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం అంగిరేకుల సత్యనారాయణ స్వగృహంలో ఏర్పాటు చేసిన మృత దేహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూల మాల వేసి ఘన నివాళీ అర్పించారు. ఆయన వెంట చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడుఅంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, గోపాల్, రామిని నగేష్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి



నర్సిరెడ్డి, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గాదరి



**తిరుమలగిరి జూన్ 24 మనం న్యూస్:** ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ ప్రగతినివేదిక సభ ఏర్పాట్లను శనివారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అతిరథ మహరదులు పాల్గోనే ఈ సభకు పురశాఖ మంత్రి కేటిఆర్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, వీరితో పాటు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోననున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు యాదగిరి, నాగారం సిఐ రాజేష్, ఎస్సై శివకూమార్ తదితరులు ఉన్నారు.

## తిమ్మాపురం పాలకేంద్రం ఛైర్మన్ చల్ల వేణుధర్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**జాజిరెడ్డిగూడెం, జూన్24(మనం న్యూస్):** తిమ్మాపురం పాలకేంద్రం ఛైర్మన్ చల్లా వేణుధర్‌రెడ్డి 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, పటేల్ సుందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుధర్‌రెడ్డి, బొడుపేల్లి శ్రీను, కాడేకుల లచ్చమ్మ, మారిపెద్ది మంగమ్మ, కోఆప్షన్ సభ్యులుగా చెరుకు మారయ్య, మంగదొడ్ల మమత, నున్న సాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గడ్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు జీడి మహేష్, చిన్న తిరుమల్‌రావు, కర్ణాకర్‌రెడ్డి, మల్లయ్య, సదానందరావు, నర్సయ్య, వెంకన్న, కాంతారావు, బిక్షం, కొండల్, సోమయ్య, నర్సయ్య, మదు, వెంకటేష్, రవి, మల్లేష్, మధు, రవి, బ్రహ్మచారి, నరేష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి రేణుకకు నివాళులు అర్పించిన వైస్‌ఎంపిపి



**నాగారం జూన్ 24 మనం న్యూస్:**

మండలకేంద్రానికి చెందిన పాల్వాయి రేణుకా(18) అనారోగ్యంతో మృతి చెందగా శనివారం స్థానిక వైస్ ఎంపిపి గుంటకండ్ల మణిమాల మృతురాలి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు ఆర్పించిన వారిలో చిప్పల పల్లి సోమయ్య, ఎలుక సైదులు, మురళి, మల్లేష్, రాములు తదితరులు పాల్గోన్నారు.

# ముస్లిం మైనారిటీ బంధు పథకం ఏర్పాటు చేయాలి : నూనె వెంకట్ స్వామి

**చిట్యాల,జూన్24 (మనం న్యూస్):**
దేశంలో దళితుల కంటే కూడా ముస్లిం ప్రజలలో అభివృద్ధి సూచిక బలహీనంగా ఉందని 2005 లో ఏర్పడి, 2006 లో పార్లమెంట్ లో ఆమోదం పొందిన జస్టిస్ సచార్ కమిటీ సిఫార్సులు బహిర్గతం చేశాయి. దేశంలో 15 శాతంగా ఉన్న ముస్లిం ప్రజల జనాభాకు కేవలం 2.5 శాతం మంది ప్రజలకు మాత్రమే అభివృద్ధి పథకాలు అందుతున్నాయని, చిన్న, చిన్న ఆర్థిక వ్యాపారాలలో జీవనం పొందుతున్న ముస్లిం ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థ సరిగ్గా సహకరించడం లేదని, భవిష్యత్తులో బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా ముస్లిం ప్రజలను ప్రగతి బాట పట్టించాలని సచార్ కమిటీ సిఫార్సులు తెలియజేస్తున్నాయి. మనిషి మనుగడకు కావలసిన విద్య, వైద్యం, త్రాగునీరు, ముస్లిం నివాసిత ప్రాంతాల్లో డ్రైనేజ్ సిస్టం, వీధి దీపాలు లాంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోవడం లేదని, ముస్లిం జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 8% వరకు ఉన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 8% నిధులు వీరి అభివృద్ధికి కేటాయించాలని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో భువనగిరి రోడ్డులో కల పార్టీ ఆఫీస్ లో జరిగిన ముస్లింల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నారు. ఈ సమావేశం 'మఫ్తీ అబ్దుల్ సమద్' అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం మన ప్రాంతంలో ముస్లిం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూలంకషంగా చర్చించి వివిధ తీర్మానాలు చేసింది. ఈ సమావేశంలో సయ్యద్ అన్వర్, మహమ్మద్ నిస్సార్, మహమ్మద్ అబ్దుల్



సలామ్, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ నూర్ పాషా, మహమ్మద్ హర్షద్, మహమ్మద్ వహీదుద్దీన్, మహమ్మద్ షబ్బీర్, షేక్ షరీఫ్, మహమ్మద్ జహాంగీర్, మహమ్మద్ లతీఫ్, మహమ్మద్ జానీ, మహమ్మద్ మజీద్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ జానీ, షేక్ ఖాశీమ్, షేక్ యాసిన్, మహమ్మద్ నయీముద్దీన్, మహమ్మద్ నజీర్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.తీర్మానాలు1) దేశంలో ముస్లిం ప్రజల పేదరికం, వెనుకబాటుతనం గురించి శాస్త్రీయంగా తెలియజేసి ముస్లిం ప్రజల అభివృద్ధికి చేసిన సచార్ కమిటీ చేసిన 71 తీర్మానాలను మోదీ ప్రభుత్వం అమలుచేయాలి.2) కేంద్ర్రాఅ ప్రభుత్వం ముస్లిం ప్రజల సంక్షేమాన్ని ప్రక్కన పెట్టి, మత విశ్వాసాలపై చేస్తున్న దాడిని ఆపాలి.3) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సమాజం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లైతే వారి జనాభాకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఉండాలి.4) రాష్ట్రంలో సచార్ కమిటీ సిఫార్సుల వెలుగులో 'ముస్లిం మైనారిటీ బంధు' పథకాన్ని ఏర్పాటు చేయాలి.5) ముస్లిం ప్రజలలోని స్వయం ఆర్థిక వ్యవస్థను అభివృద్ధికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని నిరుద్యోగ యువతకు అందించాలి.
6) ప్రతి ముస్లిం కాలనీలలో హాస్పిటల్, విద్యాలయాలు, అంబులెన్స్ లాంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.7) ఇండ్ల నిర్మాణం పథకాన్ని 3 లక్షల రూ. నుండి 5 లక్షల రూ.కు పెంచి, ఖాళీ స్థలాలున్న ప్రతి ముస్లిం కుటుంబానికి ఇండ్ల నిర్మాణం చేపట్టాలి.8) ఇండ్ల స్థలాలు లేని ముస్లిం ప్రజలకు ప్రభుత్వ భూములలో ఇంటి స్థలాలను కేటాయించాలి.

## అన్యాక్రాంతమైన భూమిని మున్సిపల్ వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**భూదాన్ పోచంపల్లి,జూన్24(మనం న్యూస్):**మున్సిపల్ పరిధిలోని 707/పి,712/పి/,713/పి,713/పి,714/పి, 716/పి,717/పి,718/పి సర్వేనెంబర్ లోని శ్రీ మిత్ర ఎస్టేట్ వారి పలాడియా వెంచర్ చేయడం జరిగింది అందులో ఓపెన్ స్థలం మున్సిపల్ కి కేటాయించి స్థలం 4-81 సెంట్లు అన్యక్రాంతం ప్రాంతం జరిగినది అందులో అక్రమార్కులు 100 గజాలు చొప్పున సుమారు 2003 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు అంతేకాకుండా శ్రీ నిద్రలోని సాయి సౌధాలు 7032 గజాల మున్సిపల్ స్థలం అక్రమార్కులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని తర్వాత రద్దు అయిన స్థలం కూడా మున్సిపాలిటీ రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలి మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భారత లవకుమార్, గునిగంటి వెంకటేష్, గౌడ్ చెరుకు నవీన్ గౌడ్, జినుకుల కుమార్ ముదిరాజ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, రుద్ర చంద్రశేఖర్, కూరపాటి బాబు, రావుల అనిల్ కుమార్, వంగూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**తుంగతుర్తి జూన్ 24 మనం న్యూస్ః**
మండల పరిధిలోని సంగెం గ్రామంలో కరెంట్ కష్టాలను తీర్చిన స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కూమార్‌కు సర్పంచ్ యేశమల్ల సుశీల కృతజ్ఞతలు తెలుపుతు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొన్ని దశాబ్ధాలుగా అన్నారం, రాజన్న తండా, సంగెం మీదుగా గుడి తండా వరకు అన్నారం సబ్ స్టేషన్‌నుండి ఉన్న కరెంట్ లైన్‌కు ఎక్కడా కూడా ఎబి స్వీచ్ లేకపోవడం వల్ల, ఎ ఒక్క దగ్గర లైన్ ప్రాబ్లం అయిన రోజంతా సంగెం గ్రామ ప్రజల ఇండ్లలో కరెంట్‌లేక మోటార్లు నడవకా, నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని తలెపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అడిగిన వెంటనే తండాకు వెళ్లే దగ్గర రెండు స్వీచ్‌లను వెయించి తమ కరెంట్ కష్టాలను తీర్చారని ఎమ్మెల్యే గాదరికి గ్రామస్తులు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపినవారిలో శృజన్, మధుసుధన్‌రెడ్డి, జటంగి రవి, వెంకన్న, శ్రీను, సోన్, నాగరాజు, సంతోష్, వెంకటరత్నం ఉన్నారు.



## బి సి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..



**నాగార్జునసాగర్ జూన్ 24 మనం న్యూస్:**నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బిఎ, బీకాం, బీఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్ర చారి తెలిపారు ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దోస్త్ వెబ్సైట్లో ( డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ ) నమోదు చేసుకొని 26 జూన్ నుంచి 7 జూలై చివరి తేదీ లోగా దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపాల్ రవీంద్ర చారి కోరారు ఈ కార్యక్రమంలో స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రజనీకాంత్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జీలుగ విత్తనాలు పంపిణీ

**పాలకీడు,జూన్24,మనంన్యూస్ః**
పాలకీడు సహకారం సంఘంలో 30క్వింటాల జీలుగవిత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని వ్యవసాయఅధికారి రాజు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో పాలకీడు సహకార సంఘం నందు సంప్రదించాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పగడాల మట్టయ్య, పాలకీడు గ్రామరైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ బట్టు కమలాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు తీగల వెంకట్‌రెడ్డి, మునగాల సైదిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



**త్రిపురారం, జూన్ 24 (మనం న్యూస్):** త్రిపుర మండలం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ శోభన్ బాబు ప్రారంభించారు. త్రిపురారం మండలం అంజన పల్లి గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను త్రిపురారం ఎస్సై జి శోభన్ బాబు ప్రారంభించారు కార్యక్రమంలో సర్పంచ్ వీరయ్య రేవూరి ఏడు కొండలు గజ్జల ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేగాదరి

**నాగారం జూన్ 24 మనం న్యూస్:** మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో శనివారం రూ. 4 కోట్ల వ్యయంతో ఈటూరు నుండి ఫణిగిరి క్రాస్ రోడ్డు వరకు నూతనంగా రహదారి విస్తరణ పనులకు తుంగతుర్తి శాసనసభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణ శాఖ మంత్రి పర్సనల్ సెక్రటరీ గడ్డం ముకుందరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, వైస్ ఎంపిపి గుంటకండ్ల మణిమాల, అబ్బయ్య, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, బాలమల్లు, సర్పంచ్ పేరాల సరితా,



యాదగిరి, రమేష్, చంద్రమురళి, అంజి, నర్సింహా, యాదగిరి, లాజల్, తదితరులు పాల్గోన్నారు.

# ముదిరాజ్‌లపై దాడి చేసిన కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**జాజిరెడ్డిగూడెం, జూన్ 24(మనం న్యూస్):** హుజురాబాద్‌లో అజయ్‌ముదిరాజ్ (జిఎస్‌ఆర్‌యు ట్యూబ్ ఛానల్ కెమెరామెన్) యువకుడు నుండి కెమెరా బలవంతంగా గుంజుకొని తిరిగి కెమెరా ఇస్తానని చెప్పి పిలిపించుకొని గదిలో బంధించి చితకబాది ముదిరాజ్ సమాజాన్ని కించపరుస్తూ బూతు మాటలతో దుర్భాషలాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై హత్యాయత్నం, పరువు నష్టం కేసు రిజిస్టర్ చేయాలని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆనంతరం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్బంగా పలువురు




మాట్లాడూత తెలంగాణ రాష్ట్రంలోని యావత్ ముదిరాజ్ సమాజాన్ని కలచివేసిందన్నారు. కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జయరాములు సేవలు మరువలేనివి

– మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**హుజూర్‌నగర్,జూన్24,మనంన్యూస్:** మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన ఎల్లంశెట్టి జయరాములు ఆదర్శవంతుడని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాములు జీవించి ఉన్నంతకాలం ఎంతో ఆదర్శవంతంగా బ్రతికాడని ఆయన బాటలో పెద్దకుమారుడు వీరస్వామి సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నాడని, చిన్నకుమారుడు మంగులు తోడుగా ఉంటున్నారని రాము లాంటివారు పేదలపక్షాన పనిచేసే వారికి ఎంతో ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా



కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, నిజాముద్దిన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సీపీంఎ పార్టీ సీనియర్‌నాయకులు పాశం వెంకటనారాయణ, పురుషోత్తం, సోమయ్య, అబ్దుల్‌నబీ, నాయకులు రేపాకుల మురళి, చిన్నవీరమల్లు, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భూదాన్ పోచంపల్లి,జూన్24(మనం న్యూస్):** మండల శివారులోని పోచంపల్లి కొత్తగూడెం మధ్యలోని మూసి కల్వర్టు వద్ద ఆటో పల్టీ కొట్టి యువకుడు మృతి చెందడం జరిగింది, పూర్తి వివరాలకు వెళ్తే మున్సిపల్ కేంద్రంలోని సీతవానిగూడెంకు చెందిన కడియం కేశవులు రెండవ కుమారుడు కడియం అజయ్(18) రోజు మాదిరిగా కొత్తగూడెంలో సెంట్రింగ్ పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో కొత్తగూడెం పోచంపల్లి మధ్యలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపై ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టడం జరిగింది అజయ్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి చేర్చడం జరిగింది మృతి చెందిన యువకుడిని భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది.



## ఫోటో గ్రాఫర్‌కు అంతర్జాతీయ అవార్డు




**పెన్‌పహాడ్, జూన్ 24 మనం న్యూస్:** మండల పరిధిలోని చెట్ల ముకుంధాపురం గ్రామానికి చెందిన వాసా శ్రీనివాస్‌కు ఈనెల 18,19,20 తేదీలలో కేరాళ రాష్ట్రంలో నిర్వహించిన హుస్సేన్‌ఖాన్ అంతర్జాతీయ వర్క్ షాపులో కథకళి, కేరళా కల్చర్, బ్యాక్ వాటర్‌పై తీసిన ఫోటోను ఎంపిక చేశారు. నిర్వాహుకులు ఫ్యాక్టర్ ప్రముఖ ఫోటో గ్రాఫర్ హుస్సేన్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన స్పాట్ కాంపిటేషన్‌కు వివిధ రాష్ట్రాలనుండి 33 మంది ప్రముఖ ఫోటో గ్రాఫర్‌లు పాల్గోన్నారు. అంతర్జాతీయ అవార్డుతో పాటు ప్రముఖ ఫోటో గ్రఫీ పితామహుడు బండి రాజన్‌బాబు మెమోరియల్ గోల్డ్ అవార్డును శ్రీనివాస్ గెలుచుకున్నారు. గతంలో కూడా అనేక సార్లు జాతీయ అవార్డులను పొందాడు. అవార్డు గ్రహీతను గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందించారు.

## లక్ష లోపు రుణాలను తక్షణమే మాఫీ చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**- తాసిల్దార్ ధారా ప్రసాదుకు వినతి**



**నేలకొండపల్లి 24, మనం న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రుణమాఫీని తక్షణమే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ ధారా ప్రసాదుకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రుణమాఫీ హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్న నేటికీ అమలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు తిరిగి అప్పులు ఇవ్వక వ్యవసాయ సాగుకు అవసరమైన పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రుణమాఫీ అమలుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని, రైతులకు రుణాలు అందించాలని, పెరిగిన వ్యవసాయ ఖర్చులు పెట్టుబడుల నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల కొనుగోలులో రాయితీలు పెంచాలని, అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, బెల్లం లక్ష్మి, బండి రామమూర్తి, దేగల వెంకటేశ్వరరావు, శివరాజు, లక్ష్మయ్య, సిరికొండ వెంకటరావమ్మ తదితరులు పాల్గొన్నారు.